# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
బుధవారం 17 జూలై 2024 పేజీలు 8




జగద్గిరిగుట్ట పియస్ పరిధిలోని కిరాణా షాపులో విక్రయిస్తూ పట్టుబడిన మహిళ..

# కిరాణా షాపులో..! గంజాయి చాక్లెట్‌లు..!

**జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి చాక్లెట్‌ల కలకలం..**

**9.5 కేజీల గంజాయి చాక్లెట్లు సీజ్ చేసిన బాలనగర్ ఎసిఓటి పోలీసులు..**

**సునీతాదేవి గోస్వామి అనే మహిళా నిందితురాలి అరెస్ట్, కేసు నమోదు..**

**మాదకద్రవ్యాల సరఫరా పోలీసులకు సవాలుగా మారింది.. పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేసినప్పటికీ..! పోలీసుల కళ్ళు గప్పి ఇతర రాష్ట్రాలనుండి ఏదో రకంగా గంజాయి రవాణాను కొనసాగిస్తున్నారు.. ముఖ్యంగా గంజాయిని పలు విధాలుగా, ఆశిష్ ఆయిల్, సాచెట్‌లు, చాక్లెట్‌లుగా తయారు చేసి..! కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా విక్రయించే స్థాయికి గంజాయి విక్రయాలు జరపడం..! సర్వసాధారణంగా మారిందని చెప్పవచ్చు.. గంజాయి విక్రయాలు, రవాణాపై..! మరింత నిఘా పెంచి..! విస్తృత తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 16:**

రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వాలు, అధికారులు పటిష్ఠమైన చర్యలు చేపట్టినపగపటికీ డ్రగ్స్ సప్లైదారులపై నార్కోటిక్ డ్రగ్ సైకోథెరపిక్ స్టబ్టాన్సెస్ యాక్ట్‌లు నమోదు చేసినా..! ఫలితం లేకుండా పోతుంది.. హైదరాబాద్‌లో గంజాయి సప్లైదారుల కొత్త ఎత్తుగడలతో,గంజాయి, హాష్ ఆయిల్, చాక్లెట్ల రూపంలో తయారీ చేస్తూ మార్కెట్‌లో అమ్ముతు పోలీసులకే సవాలు విసురుతున్నారు.. బాలానగర్ ఎస్ఓటి పోలీసులు తనిఖీలు చేపట్టి.. భారీగా గంజాయి చాక్లెట్ల స్వాధీనం చేసుకున్నారు.. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిదిలోని లెనిన్ నగర్‌లో ఓ కిరాణా షాప్‌లో విద్యార్థులే లక్ష్యంగా గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారన్న సమాచారం మేరకు బాలనగర్ ఎస్ఓటి పోలీసులు తనిఖీలు నిర్వహించి కిరాణాషాప్ నిర్వహకురాలినుండి 9.5కేజీల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకుని జగద్గిరిగుట్ట పోలీసులకు అప్పగించారు..ఎస్ఓటి పోలీసుల పిర్యాదుతో గంజాయి చాక్లెట్ల సప్లై నిర్వహకురాలు సునీతాదేవి గోస్వామి ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని, తనకు చాక్లెట్ల రూపంలో గంజాయి ఎక్కడినుండి సప్లై అవుతుందో అన్నకోణంలో కేసును దర్యాప్తు చేస్తున్నట్టు జగద్గిరిగుట్ట సిఐ మీడియాకు తెలిపారు..

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు పరిశీలిస్తున్నాం



**హైదరాబాద్ పెన్ పవర్:**మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 64 లక్షల మంది సభ్యులు న్నారని.. కోటి మందిని సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీరిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అయిదేండ్లలో రూ. లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పని చేయాలని అధికారులను సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. మహిళా సంఘాల కార్యకలాపాలకు, ఆ సంఘాలు చేపట్టే వ్యాపారాలకు తమ వినూత్న ఆలోచనలు కూడా జోడించాలని కలెక్టర్లకు సూచించారు. ఆర్టీసీలో కొత్తగా అవసరమయ్యే అద్దె బస్సులు కూడా మహిళా సంఘాలకు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. మంగళవారం 2024 జూన్ 16న జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో సమావేశ మయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, ప్రభు త్వ భూములు, ధరణి సమస్యల పరిష్కారం,

-2 లో



# కమిషన్ ఛైర్మన్ ను మార్చమని చెప్పిన సుప్రీం.. ఓకే చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ రద్దు చేయాలని కోర్టుకెక్కిన మాజీ సీఎం**

**మంగళవారం విచారణకు చేపట్టిన సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం**

**కమిషన్ ఛైర్మన్ తీరును తప్పుబట్టిన బెంచ్**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై కాంగ్రెస్ సర్కారు నియమించిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ తీరును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. విచారణ పూర్తికాకముందే కమిషన్ ఓ నిర్ణయానికి వచ్చిందని ఆక్షేపించింది. ఈమేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

-2 లో

# రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి ఇదే ఉదాహరణ

**మోదీ, రేవంత్ ఇద్దరూ ఒకటే అన్న కేటీఆర్**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపాటు**

**పార్టీ మారిన ఎమ్మెల్యేలు వారికి వారే ఆత్మహత్య చేసుకున్నారని వ్యాఖ్య**



**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీని వాషింగ్ మెషీన్ పార్టీగా కాంగ్రెస్ అభివర్ణించిందని... ఇప్పుడు అదే పనిని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చేస్తోందని విమర్శించారు.

-2 లో

-2 లో

# ప్రతీ మండలంలో..! ప్రభుత్వ భూములు కాపాడాలి..

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి..
- సర్వే ల్యాండ్ రికార్డు అధికారులతో..! అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సమావేశం..



# ప్రతీ మండలంలో..! ప్రభుత్వ భూములు కాపాడాలి..

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి..

## సర్వే ల్యాండ్ రికార్డు అధికారులతో..! అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సమావేశం..



విజయేందర్ రెడ్డి.. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 16:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను అన్యకాంతం కాకుండా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో..! సర్వే ల్యాండ్ కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను పర్యవేక్షించే బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. సెంటు భూమిని కూడా అన్యకాంతం కాకుండా చూడాలని సర్వేలకు ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ ,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



సర్వే ల్యాండ్స్ రికార్డ్ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష..

## రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి

# ఇదే ఉదాహరణ

- మొదటి పేజీ తరువాయి

ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ తీసుకుంటే మర్డర్ ఆఫ్ డెమోక్రసీ అంటున్నారని... ఇక్కడ మీరు చేస్తున్నది ఏమిటని అడిగితే సమాధానం లేదని చెప్పారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారకపోతే వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. విజిలెన్స్ దాడులతో బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడే భాయ్, చోటే భాయ్ లకు తేడా లేదని... ఢిల్లీలో బడే భాయ్ మోదీ రాజ్యాంగ సంస్థలను వాడుకుంటున్నట్టే... ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకుంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని అన్నారు.

పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై తమకు సానుభూతి ఉందని... ఎందుకంటే రాజకీయంగా వారికి వారే ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. వారిని ఎవరూ కాపాడలేరని... ప్రజలు వారిని శిక్షించడం ఖాయమని అన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు... ఆత్మహత్యలే ఉంటాయనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.

# కమిషన్ ఛైర్మన్ ను మార్చమని చెప్పిన సుప్రీం.. ఓకే చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ను రద్దు చేయాలంటూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. తొలుత హైకోర్టులో పిటిషన్ వేయగా.. కోర్టు తోసిపుచ్చింది. దీంతో కేసీఆర్ సుప్రీంకోర్టు తలుపుతట్టారు.

ఈ పిటిషన్ పై సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. కేసీఆర్ తరఫున ముకుల్ రోహత్గి, తెలంగాణ ప్రభుత్వం తరఫున సిద్ధార్థ లూథ్రా, కమిషన్ తరఫున గోపాల్‌శంకర్ నారాయణన్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. జస్టిస్ నరసింహారెడ్డి తీరును ఆక్షేపించింది. కమిషన్ ఛైర్మన్ ప్రెస్ మీట్ పెట్టడం నింబంధనలకు విరుద్ధమని పేర్కొంది. అయితే, కమిషన్ ఛైర్మన్ ను మార్చేందుకు ప్రభుత్వానికి అవకాశం ఇచ్చింది. దీంతో కమిషన్ కు కొత్త ఛైర్మన్ పేరును మధ్యాహ్నం కోర్టుకు వెల్లడిస్తామని ప్రభుత్వ తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తెలిపారు.

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు పరిశీలిస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

ఆరు గ్యారంటీల అమలు వంటి కీలక అంశాలపై దాదాపు 9 గంటల పాటు చర్చించారు. కలెక్టర్లు ప్రజల కుటుంబ సభ్యులుగా పనిచేయాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. జిల్లా స్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు జిల్లా కలెక్టర్లేనని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత తో పాటు , ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్ధేశం చేశారు.

# కవిత ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. వైద్యుల సూచన మేరకు అధికారులు ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసి తీసుకువెళ్లారు. డిశ్చార్జ్ అయ్యాక ఆమెను నేరుగా తీహార్ జైలుకు తీసుకువెళ్లారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవిత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు.మంగళవారం నాడు నీరసంతో కళ్ళు తిరిగి పడిపోవడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. కవిత రెండు గంటల పాటు ఆసుపత్రిలో ఉన్నారు. మనీలాండరింగ్ ఆరోపణలపై కవితను మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత ఏప్రిల్ 11న సీబీఐ అధికారులు ఆమెను జైల్లోనే అదుపులోకి తీసుకున్నారు. కవిత నాలుగు నెలలుగా జైల్లో ఉన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పుపై స్పందించిన జస్టిస్ నరసింహారెడ్డి

**ఇప్పటి వరకు ప్రతి కమిషన్ ప్రెస్ మీట్ పెట్టిందన్న నరసింహారెడ్డి**

**తాను ప్రెస్‌మీట్‌లో ఎలాంటి అంశాలను బయటపెట్టలేదని వెల్లడి**

**కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ ప్రెస్ మీట్లు పెడుతుందని వ్యాఖ్య**



**హైదరాబాద్ పెన్ పవర్:**కమిషన్ అంటేనే ఓపెన్ ఎంక్వయిరీ అని... కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ ప్రెస్ మీట్లు పెడుతుందని జస్టిస్ నరసింహారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో విద్యుత్ ఒప్పందాలపై కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను వేసింది. దీనిపై కేసీఆర్ కోర్టుకు వెళ్లడంతో ఈరోజు సుప్రీంకోర్టు కీలక తీర్పు చెప్పింది. కొత్త కమిషన్‌ను నియమించాలని ఆదేశించింది. దీంతో నరసింహారెడ్డి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పుపై జస్టిస్ నరసింహారెడ్డి మాట్లాడుతూ... ఈ వివాదానికి తన ప్రెస్ మీట్ కారణమని చెబుతున్నారని... కానీ ఇప్పటి వరకు ప్రెస్ మీట్ పెట్టకుండా ఉన్న ఒక్క విచారణ కమిటీనైనా చూపించాలన్నారు. షా కమిషన్ వంటివి ఎన్నో ప్రెస్ మీట్లు పెట్టాయన్నారు. సుప్రీంకోర్టు ప్రాథమిక వాదోపవాదనలు మాత్రమే విన్నదని పేర్కొన్నారు. ఇంకాస్త లోతుగా విచారించి ఉంటే తాను ప్రెస్ మీట్‌లో అభిప్రాయం చెప్పానో లేదో తెలిసేదన్నారు. తన ప్రెస్‌మీట్‌లో ఎలాంటి అంశాలను బయటపెట్టలేదన్నారు. లోతైన విచారణ వద్దని కోర్టు భావించినట్లుగా ఉందన్నారు. తాను మాత్రం అభిప్రాయం చెప్పలేదన్నారు.

అయినప్పటికీ సుప్రీంకోర్టు తీర్పుపై తాను ఎలాంటి కామెంట్ చేయదల్చుకోలేదన్నారు. అయితే కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ ప్రెస్ మీట్లు పెడుతుందని తాను ఇప్పటికీ చెబుతున్నానన్నారు. కమిషన్ అంటేనే ఓపెన్ ఎంక్వయిరీ అని అర్థమని పేర్కొన్నారు. అసలు కమిషన్ ప్రెస్ మీట్లు పెడితే తప్పేమిటన్నారు. ప్రెస్ మీట్లు పెట్టి తాను ఎలాంటి అంశాలు బయటపెట్టలేదన్నారు.

# ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో విద్యార్థులకు నష్టం జరుగుతోంది

**ప్రభుత్వం నిర్లక్ష్యంతో టీశాట్ ఛానళ్లు మూగబోయాయని విమర్శ**

**టీశాట్ ఛానళ్లతో విద్యార్థులు, నిరుద్యోగులకు శిక్షణ అందేదన్న కేటీఆర్**

**ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అందరూ నష్టపోతున్నారని ఆవేదన**



**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో విద్యార్థులు, నిరుద్యోగులకు నష్టం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. టీశాట్ ఛానళ్లు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూగబోయాయన్నారు. టీశాట్ ఛానళ్ల ద్వారా విద్యార్థులు, నిరుద్యోగులకు శిక్షణ అందేదని పేర్కొన్నారు.

కానీ ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అందరూ నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో జీశాట్ 16 సేవలు నిలిచిపోయాయని మండిపడ్డారు.

**అఖిలపక్షానికి ఆర్ కృష్ణయ్య డిమాండ్**

తెలంగాణలోని నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగుల ఉద్యమాలపై నిర్భందం సరికాదన్నారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన ఖండించారు. నీలం వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన నిరుద్యోగ జేఏసీ సమావేశంలో ఆర్ కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు.

# ఆ రైతులకు మంత్రి తుమ్మల గుడ్‌న్యూస్... ఎల్లుండి వారి ఖాతాల్లో నగదు జమ

**ఈ నెల 18న రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తామన్న మంత్రి**

**30 లక్షల మంది రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమని వెల్లడి**

**గోల్డ్ లోన్ తీసుకున్న రైతులకు పాస్ బుక్ ఉంటే రుణమాఫీ చేస్తామన్న మంత్రి**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు శుభవార్త చెప్పారు. ఎల్లుండి రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులను జమ చేస్తామని తెలిపారు. ఈ నెల 18న రూ.1 లక్ష వరకు ఉన్న వారికి రుణమాఫీ చేస్తామన్నారు. రైతుల ఖాతాల్లో ఈ నెల 18న రూ.6 వేల కోట్లకు పైగా జమ చేస్తున్నట్లు చెప్పారు.

మొత్తంగా 30 లక్షల మంది రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమన్నారు.

మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉన్నట్లే పాత పద్ధతిలో రుణమాఫీ చేయబోతున్నామన్నారు. గతం కంటే భిన్నంగా రుణమాఫీ చేయబోవడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పుడు రైతు వడ్డీలకే అది సరిపోయిందని విమర్శించారు. కుటుంబ నిర్ధారణ చేయాలంటే రేషన్ కార్డు డేటా అవసరమన్నారు.

60 లక్షల మంది ఖాతాదారుల్లో 6 లక్షల మందికి రేషన్ కార్డులు లేవని, రేషన్ కార్డులు లేని కుటుంబాల దగ్గరకు అధికారులు వెళ్లి నిర్ధారణ చేస్తారన్నారు. 39 లక్షల కుటుంబాలు ఇప్పటి వరకు పంట రుణాలను తీసుకున్నట్లు చెప్పారు. బ్యాంకుల్లో బంగారం పెట్టి క్రాఫ్ లోన్లు తీసుకున్న రైతులకు పాస్ బుక్ ఉంటే రుణమాఫీ చేస్తామన్నారు.

# హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన.. జీహెచ్ఎంసీ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు

- అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సహా వివిధ విభాగాల అధికారులకు సూచన
- విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు
- పాత భవనాల్లో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాజధాని నగరం హైదరాబాద్‌లో ఇవాళ (మంగళవారం) సాయంత్రం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. జీహెచ్ఎంసీ, జలమండలి, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు ఇతర విభాగాల అధికారులను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.

భారీ వర్షాలు కురిస్తే హైదరాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండే అవకాశ ఉందని, జనాలు ఇబ్బందులు ఎదుర్కునే అవకాశం ఉంటుందని, ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని మంత్రి ఆదేశించారు. నీళ్లు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిలిచిన నీటిని కాలువల ద్వారా బయటకు పంపించే ప్రయత్నం చేయాలని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక ప్రాణ నష్టం జరగకుండా అన్ని అప్రమత్త చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.

గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత వహించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. పోలీసులు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ విభాగాలతో పాటు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత భవనాల వద్ద ఉన్నవారిని ఖాళీ చేయించాలని, విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విద్యుత్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు.

# హైదరాబాద్ లో మహిళపై ఇద్దరు యువకుల అత్యాచారం

## ఆటోలో తీసుకెళ్లి మహిళపై అత్యాచారం

## అల్వాల్ లో శుక్రవారం జరిగిన ఘోరం.. ఆలస్యంగా వెలుగులోకి


## బలవంతంగా మద్యం తాగించి గ్యాంగ్ రేప్

**హైదరాబాద్ పెన్ పవర్:**భర్త వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన మహిళపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. బలవంతంగా మద్యం తాగించి దారుణానికి తెగబడ్డారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్ లోని అల్వాల్ లో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. యాప్రాల్‌కు చెందిన 29 ఏళ్ల మహిళ భర్త వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి అల్వాల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లింది. ఇందుకోసం ఆమె ఉబెర్ ఆటోను బుక్ చేసుకుంది. అయితే, బాధితురాలిపై కన్నేసిన ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ దగ్గరే కాపుకాశాడు. స్టేషన్ నుంచి ఆమె బయటకురాగానే యాప్రాల్ లో దింపేస్తానని ఆటో ఎక్కించుకున్నాడు. ఆపై సానుభూతి మాటలు చెబుతూ ఓ వైన్ షాప్ దగ్గర ఇద్దరు వ్యక్తులను ఎక్కించుకున్నాడు.వారిద్దరూ మద్యం తాగుతూ బలవంతంగా బాధితురాలికీ తాగించారు.



ఆపై ఆటోను వెంకట్రావ్ లేన్ లోని నిర్మానుష్యప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ ఓ కారులోకి ఎక్కించారు. తర్వాత ఆటో డ్రైవర్ వెళ్లిపోగా.. మిగతా ఇద్దరు ఆమెపై కారులోనే అత్యాచారం చేశారు. శనివారం తెల్లవారుజామున వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు గణేశ్ ఆలయం వద్దకు చేరుకుంది. స్థానికుల సాయంతో పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసింది. బొల్లారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని బాధితురాలిని పీఎస్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని.. కేసును అల్వాల్ స్టేషన్ కు బదిలీ చేశారు. కేసు దర్యాప్తు ప్రారంభించిన అల్వాల్ పోలీసులు.. ఆటో నెంబర్ సాయంతో డ్రైవర్ ను అరెస్టు చేశారు. అయితే, మహిళపై అత్యాచారం చేసిన నిందితులు మాత్రం ఇంకా దొరకలేదని పోలీసులు తెలిపారు.

# సెల్‌లో ఉన్న దోస్తును చూడటానికి వచ్చి.. పోలీస్ స్టేషన్‌లో రీల్స్ వీడియో వైరల్



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్:యువతలో రీల్స్ పిచ్చి బాగా ముదిరిపోతోంది. రీల్స్ చేసేందుకు రైల్వే స్టేషన్లు..బస్ స్టేషన్లు, గుళ్లు, బళ్లు, మార్కెట్లు ఇలా ఎక్కడ పడితే అక్కడ రీల్స్ చేస్తున్నారు. చివరి పోలీస్ స్టేషన్లను కూడా వదలడం లేదు రీల్స్ పిచ్చి యువత.. చేసేది తప్పు అయినా సరే సెలబ్రిటీ కావడమే లక్ష్యంగా ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ రీల్స్ చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లోని పాత బస్తీ పరిధిలోని బండ్ల గూడ పోలీస్ స్టేషన్లో కొంతమంది ఆకతాయిలు రీల్స్ చేసి వీడియో ఇంటర్నెట్ లో షేర్ చేశారు. వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

హైదరాబాద్ పాతబస్తీ పరిధిలోని బండ్లగూడ పోలీస్ స్టేషన్ లో రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు కొందరు ఆకతాయిలు. ఓ కేసులో ఓ యువకుడిని అరెస్ట్ చేశారు బండ్లగూడ పోలీసులు. అతడిని చూసేందుకు వచ్చిన కొందరు యువకుల్లో ఒకడు రీల్స్ చేశాడు. స్టేషన్ పరిసరాలను రిలీజ్ చేసి ఇన్ స్టాగ్రామ్ లో పెట్టాడు. ఇది కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారు: స్పీకర్ ను కలిసిన అనంతరం కేటీఆర్

**పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలన్న కేటీఆర్**

**సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ కు చదివి వినిపించామని వెల్లడి**

**పార్టీ ఫిరాయించేవారిపై వేటు వేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉందన్న కేటీఆర్**



**హైదరాబాద్ పెన్ పవర్:**నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు, పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బీఆర్ఎస్ నేతల బృందం ఫిర్యాదు చేసింది. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ తరపున గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని... ఫిరాయింపులపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్పీకర్ దృష్టికి తీసుకొచ్చామని చెప్పారు. పార్టీ ఫిరాయింపులపై వచ్చిన ఫిర్యాదులపై 3 నెలల్లో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అసెంబ్లీ స్పీకర్ కు చదివి వినిపించానని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ న్యాయ్ పత్ర అంటూ మేనిఫెస్టో విడుదల చేసిందని... ఫార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తామని అందులో స్పష్టంగా పేర్కొందని కేటీఆర్ తెలిపారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే ఆ పార్టీ కొట్లాడుతోందని... కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ రూ. 50 కోట్లకు కొంటోందని సీఎం సిద్ధరామయ్య ఆరోపిస్తున్నారని చెప్పారు. గోవాలో పార్టీ అభ్యర్థులకు బీఫామ్ ఇచ్చే సందర్భంగా వారితో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ మారబోమని ప్రమాణం చేయించారని గుర్తు చేశారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని స్పీకర్ ను కోరామని చెప్పారు.

## గుడ్ న్యూస్ : 18వ తేదీన లక్ష రూపాయల రైతుల అప్పు మాఫీ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రైతులకు పండగే పండగ.. శుభవార్త చెప్పింది ప్రభుత్వం. ఆగస్ట్ 15వ తేదీలోపు 2 లక్షల రూపాయల రైతుల అప్పులు మాఫీ చేస్తామన్న హామీకి కట్టుబడి.. 2024, జూలై 18వ తేదీన లక్ష రూపాయల వరకు అప్పులను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. 18వ తేదీ సాయంత్రంలోపు రైతుల రుణ ఖాతాల్లో డబ్బులు జమ కానున్నట్లు వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి.రుణ మాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసే నిధులను.. ఇతర ఖాతాల్లో జమ చేయకుంటే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది ప్రభుత్వం. రైతుల రుణ మాఫీ డబ్బులు పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత బ్యాంకర్లపైనే ఉందని ఆదేశాలు జారీ చేసింది సర్కార్. 18వ తేదీ సాయంత్రంలోగా లక్ష రూపాయల రుణ మాఫీకి సంబంధించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల్లో రుణమాఫీ సంబరాలు ఉంటాయని.. ఆ వేడుకల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొంటారని కూడా వెల్లడించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

# స్విగ్గీ, జొమాటోలలో మద్యం డోర్ డెలివరీ.. త్వరలో నిర్ణయం!

**అమలుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు**

**బెంగాల్, ఒడిశాలలో ఇప్పటికే అమలులో ఉన్న డోర్ డెలివరీ**

**ఢిల్లీ సహా ఏడు రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టు**

**జాతీయ మీడియాలో కథనాలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**స్విగ్గీ, జొమాటో తదితర ఆన్ లైన్ ఫ్లాట్ ఫాంల ద్వారా నచ్చిన ఫుడ్ ను గుమ్మం వద్దకు తెప్పించుకున్నట్లే నచ్చిన బ్రాండ్ మద్యం సీసానూ తెప్పించుకోవచ్చు.. బెంగాల్, ఒడిశా రాష్ట్రాలలో మద్యం డోర్ డెలివరీ విధానం ఇప్పటికే అమలులో ఉంది. ప్రస్తుతం దీనిని మరో ఏడు రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం ఆన్ లైన్ ఫ్లాట్ ఫాంలతో మద్యం తయారీదారులు చర్చిస్తున్నారు. పరిమిత సంఖ్యలోనే డెలివరీ చేయనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని పలు జాతీయ మీడియా సంస్థలు కూడా ప్రసారం చేశాయి.
ఈ విధానం అమలులోకి వస్తే మందుబాబులకు నిజంగానే గుడ్ న్యూస్.. వైన్ షాపు దాకా వెళ్లాల్సిన పనిలేకుండా ఇంట్లో కూర్చుని మద్యం తెప్పించుకుని సేవించే అవకాశం కలుగుతుంది. త్వరలో ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, హరియాణా, పంజాబ్, గోవా వంటి రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా మద్యం డోర్ డెలివరీ విధానాన్ని అమలు చేయాలని పరిశ్రమ వర్గాల్లో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈమేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. లాభనష్టాలపై ఓ అంచనాకు వచ్చాక అమలుపై త్వరలోనే నిర్ణయం తీసుకోబోతున్నట్లు చర్చ జరుగుతోంది. కోవిడ్ -19 సమయంలో మహారాష్ట్ర, ఝార?ండ్, చత్తీస్ గఢ్, అస్సాం రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలికంగా మద్యం హోమ్ డెలివరీకి అనుమతించాయి. వైరస్ వ్యాప్తి తగ్గాక తిరిగి నిషేధం విధించాయి. అయితే, బెంగాల్, ఒడిశాలలో మాత్రం ఇప్పటికీ అది కొనసాగుతోంది. డోర్ డెలివరీకి అనుమతించడం ద్వారా మద్యం అమ్మకాలు 20-30 శాతం పెరిగినట్లు రిటైల్ పరిశ్రమల అధికారులు చెప్పినట్లు జాతీయ మీడియా కథనంలో పేర్కొంది. ఈ విధానం మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని హైదరాబాదీలు వందకు వంద శాతం పట్టుబడుతున్నట్లు ఇటీవలి సర్వే ఒకటి బయటపెట్టింది.

# మదన్ కు విజయసాయిరెడ్డి అంత డబ్బు ఎందుకిచ్చాడు?... విజిలెన్స్ విచారణ జరపాలి: ఆనం వెంకటరమణారెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**విజయసాయిరెడ్డి, శాంతి వ్యవహారంపై టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి మీడియా ముందుకు వచ్చారు. నిన్న శాంతి భర్త మదన్ మోహన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఆనం ప్రస్తావించారు. మదన్ మోహన్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి, కేంద్ర విజిలెన్స్ శాఖ రంగంలోకి దిగి విచారణ చేపట్టాలని అన్నారు.
మదన్ మోహన్... హైదరాబాదులో విజయసాయి ఇంటికి వెళ్లాడా, లేదా? అక్కడ్నించి వైజాగ్ వచ్చాడా, లేదా? అనేదానిపై గూగుల్ టేకౌట్ తీయాలని డిమాండ్ చేశారు. విజయసాయిరెడ్డి ఆమెకు ఎందుకు డబ్బులు ఇచ్చారు? ఆమెతో విశాఖలో ఏమేం పనులు చేయించుకున్నారు? ఏ భూములు కొట్టేశారు? అనే విషయాలు విచారణ చేస్తే బయటికి వస్తాయని అన్నారు. అందుకే విజిలెన్స్ విచారణ అడుగుతున్నామని ఆనం వెంకటరమణారెడ్డి చెప్పారు.
"విశాఖను దోచుకున్నది విజయసాయిరెడ్డేనని దీంతో అర్థమైపోయింది. ఒక పార్లమెంటు సభ్యుడు తనకు రూ.1.60 కోట్లు ఇచ్చాడని ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి చెబుతున్నాడు. దీనిపై సీబీఐ విచారణ కూడా వేయాలని అడుగుతున్నాం. విజయసాయిరెడ్డి తనకు డబ్బు ఇచ్చాడని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒప్పుకున్న తర్వాత విజయసాయిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి. రెండు లాఠీ దెబ్బలు తగిలిస్తే అన్ని నిజాలు బయటికి వస్తాయి" అని అనం పేర్కొన్నారు.
ఇక, శాంతి వ్యవహారంలో తనకేమీ తెలియదని విజయసాయిరెడ్డి అంటున్నారని, అలాంటప్పుడు విజయసాయిరెడ్డి డీఎన్ఏ టెస్టు చేయించుకోవాలని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. డీఎన్ఏ టెస్టుకు విజయసాయి ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. డీఎన్ఏ టెస్టులో ఏమీ లేకపోతే మంచిదే కదా అని వ్యాఖ్యానించారు.

# గర్భిణీలకు డెంగ్యూ ఫీవర్ వస్తే.. పుట్టబోయే బిడ్డపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది..!




**హైదరాబాద్ పెన్ పవర్:**డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున జ్వరం, శరీరంలో దద్దుర్లు, కంటి నొప్పి, కండరాలు, కీళ్ల లేదా ఎముకల నొప్పులు, వాంతులు, వికారం మొదలైన లక్షణాలను నిశితంగా గమనించాలి. కాబోయే తల్లులకు ఇది చాలా ముఖ్యం. దోమ కాటు ప్రమాదాన్ని తగ్గించడానికి పొడవాటి చేతులతో కూడాన చొక్కాలు, పొడవాటి ప్యాంటు ధరించడం ఉత్తమం. గర్భధారణ సమయంలో పెరుగుతున్న పిండానికి మద్దతుగా రోగనిరోధక వ్యవస్థలో మార్పులు సంభవిస్తాయి.

**గర్భిణీ స్త్రీలు డెంగ్యూ వంటి ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం..**

దోమల ద్వారా వ్యాపించే వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతున్న డెంగ్యూ జ్వరం విషయంలో గర్భిణీ స్త్రీలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. . ఎంగర్భధారణ సమయంలో పెరుగుతున్న పిండానికి మద్దతుగా రోగనిరోధక వ్యవస్థలో మార్పులు సంభవిస్తాయి. గర్భిణీ స్త్రీలు డెంగ్యూ వంటి ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది. ఇది కాకుండా గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పులు కూడా వ్యాధి సోకితే వ్యాధి తీవ్రతను ప్రభావితం చేస్తాయి. అదే సమయంలో గర్భధారణ సమయంలో డెంగ్యూ సంక్రమణ తల్లి, బిడ్డ ఇద్దరికీ సమస్యలను కలిగిస్తుంది. అకాల పుట్టుక, తక్కువ జనన బరువు, పిండం మరణం కూడా సంభవించే ప్రమాదం ఉంది. గర్భధారణ సమయంలో, పెరుగుతున్న పిండానికి మద్దతుగా రోగనిరోధక వ్యవస్థ మార్పులకు లోనవుతుంది, గర్భిణీ స్త్రీలు డెంగ్యూ వంటి ఇన్ఫెక్షన్ల బారిన పడతారు. అదనంగా, గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పులు కూడా సోకితే వ్యాధి తీవ్రతను ప్రభావితం చేస్తాయి.

డెంగ్యూ అనేది ఫ్లావివిరిడే, జెనస్ ఫ్లావివైరస్ కు చెందిన దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. ఈ దోమ మానవ శరీరంలో రక్తాన్ని పీల్చిన తరువాత రక్తప్రవాహంలోకి వైరస్ ప్రవేశించిన తరువాత వ్యాధి సోకుతుంది. ఈ దోమలు సాధారణంగా పగటిపూట కుడతాయి. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకే ప్రమాదం కూడా ఉంది. గర్భిణీ స్త్రీకి వ్యాధి గర్భధారణ సమయంలో లేదా ప్రసవ సమయంలో వైరస్ సోకినట్లయితే అది తన బిడ్డకు కూడా వ్యాపిస్తుంది.

**డాక్టర్ని ఎప్పుడు సంప్రదించాలి ?**

వ్యాధి సోకిన గర్భిణీ స్త్రీలు డెంగ్యూ పాజిటివ్ అని తేలితే తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి. డెంగ్యూ వైరస్ గర్భవతిగా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలో శిశువుకు సంక్రమించినా, అది చాలా అరుదుగా శిశువు మీద ప్రభావం చూపుతుంది. వైరస్ను త్వరగా గుర్తించడం, సకాలంలో వైద్య సహాయం కోరడం వలన బిడ్డను తల్లిని సురక్షితంగా కాపాడుకోవచ్చు.డెంగ్యూ సోకిన వారికి చికిత్స మామూలు వ్యాధిగ్రస్థులకు ఇచ్చే విధంగానే ఉంటుంది. అయితే డెంగ్యూ లక్షణాలు ఉన్నవారితో మసిలేవారు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమ కాటు నుంచి రక్షించుకునే జాగ్రత్తలు అవసరం. నిండుగా చేతులున్న దుస్తులు ధరించడం, దోమలు తిరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

**ప్లేట్లెట్స్ వేగంగా తగ్గుతాయి**

గర్భిణీతో ఉన్న మహిళలు ఎంతో పుష్టిగా ఉండాలి. లోపల ఉన్న పిండానికి రక్తం కూడా అవసరం . శరీరంలో రక్తం ప్రవహించడానికి ప్లేట్లెట్స్ అవసరం. కానీ డెంగ్యూ తీవ్రమైన స్థితికి చేరితే ప్లేట్లెట్లు వేగంగా తగ్గడం ప్రారంభిస్తాయి. ఆరోగ్యవంతమైన వ్యక్తి శరీరంలో 1.5 లక్షల నుంచి నాలుగు లక్షల ప్లేట్లెట్లు ఉంటాయి. అది దాదాపు 20 వేలకు చేరితే అప్పుడు రక్తస్రావం మొదలవుతుంది. అలాగే ప్లేట్లెట్లను ఎక్కించాల్సి ఉంటుంది. డెంగ్యూ ప్రమాదకరంగా మారితే అవయవాలు ఫెయిల్ అయ్యే ప్రమాదం కూడా పెరుగుతుంది. ఇంట్లో దోమలోకి ప్రవేశించకుండా కిటికీలు, తలుపులు కవర్ చేయండి. పూర్తి స్లీవ్లతో కూడిన బట్టలు ధరించండి.

**డెంగ్యూ నివారణ మార్గాలు**

తెల్లవారుజామున మరియు సంధ్యా సమయంలో దోమలు చాలా చురుకుగా ఉంటాయి. గర్భిణీ స్త్రీలు ఈ సమయాల్లో బహిరంగ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి . కిటికీలకు, తలుపులకు ఐరన్? మెష్? లాంటి ఏర్పాటు చేసుకోవాలి. దోమల నుండి రక్షణ: దోమ కాటును నివారించడానికి, ప్రధానంగా దోమ కాటును నివారించడానికి చర్యలు తీసుకోండి. బయటకు వెళ్లేటప్పుడు, నిద్రిస్తున్నప్పుడు దోమల నివారణ మందు వాడండి.

డెంగ్యూ దోమలు వృద్ధి చెందడానికి నీరు నిలిచిన ప్రదేశాలను శుభ్రంగా ఉంచండి. పాత్రలు, కూలర్లు, ఇతర ప్రదేశాలలో నీరు చేరకుండా జాగ్రత్త వహించండి.

సమయానుసారంగా వీలైనన్ని ఎక్కువ పూర్తి దుస్తులను ధరించడానికి ప్రయత్నించండి.

డెంగ్యూ రాకుండా ఉండేందుకు సౌకర్యవంతమైన మరియు పొడవాటి చేతుల దుస్తులు ఉత్తమం.

డెంగ్యూ దోమల వృద్ధికి స్వచ్ఛమైన, స్వచ్ఛమైన నీరు అవసరం. మీ పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను శుభ్రం చేయండి.

మీ ఇంటిని శుభ్రంగా, శుభ్రంగా ఉంచుకోవడం వల్ల డెంగ్యూ వంటి వ్యాధుల దోమలు వృద్ధి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

నీటి నిల్వ స్థలాలను ఖాళీగా ఉంచండి. తద్వారా దోమలు వృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలు ఉండవు.

# రైల్వేలో 2,424 ఉద్యోగాలు.. నోటిఫికేషన్ విడుదల

## 2,424 అప్రెంటిస్ ఖాళీల భర్తీకి సెంట్రల్ రైల్వే నోటిఫికేషన్

## ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం

## 10వ తరగతి పాసై, ఐటీఐ శిక్షణ పొందిన వారు అర్హులు




**హైదరాబాద్ పెన్ పవర్:**సెంట్రల్ రైల్వే 'రిక్రూట్మెంట్ సెల్' 10వ తరగతి అర్హతతో మొత్తం 2,424 ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది. వివిధ అప్రెంటిస్ పోస్టుల భర్తీకి మంగళవారం నోటిఫికేషన్ను విడుదల చేసింది. అధికారిక వెబ్సైట్లో ఆన్లైన్లో ఆగస్టు 15 లోపు దరఖాస్తు సమర్పించాలని నోటిఫికేషన్లో పేర్కొంది. 10వ తరగతిలో 50 శాతం మార్కులతో పాసైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అదనంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ట్రైనింగ్ లేదా స్టేట్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ గుర్తించిన నేషనల్ ట్రేడ్ సర్టిఫికేట్ను (ఐటీఐ అప్రెంటిస్) కూడా సమర్పించాల్సి ఉంటుంది.

**వయసు, ఎంపిక ఇలా..**

ఇక దరఖాస్తుదారుల వయసు 15 నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వ్డ్ కేటగిరీ అభ్యర్థులకు వయసులో సడలింపు ఉంది. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీకి 3 ఏళ్ల సడలింపు ఇస్తున్నట్లు నోటిఫికేషన్లో పేర్కొంది. వయోపరిమితికి జులై 15 కటాఫ్ తేదీగా ఉంది. కాగా అభ్యర్థులు మ్యాథ్స్, ఐటీఐలో సాధించిన మార్కుల సగటు ఆధారంగా మెరిట్ లిస్టును తయారు చేస్తారు. షార్ట్లిస్ట్కు ఎంపికైన అభ్యర్థులను సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కోసం పిలుస్తారు. కాగా మరింత సమాచారం కావాలనుకున్న అభ్యర్థులు సెంట్రల్ రైల్వేస్ అధికారిక వెబ్సైట్ను ఓపెన్ చేసి తెలుసుకోవచ్చు.

# మీకు షుగర్ ఉంటే.. ఈ 8 రకాల డ్రైఫ్రూట్స్ అస్సలు తినొద్దు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఒక్కసారి మధుమేహం వచ్చిందంటే దాన్ని శాశ్వతంగా వదిలించుకోవడం కష్టం. అయితే జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకుంటే శరీరంలో షుగర్ స్థాయిలు పెంచకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. ముఖ్యంగా ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలి. తినడానికి రుచిగా ఉన్నప్పటికీ కొన్ని ఫుడ్స్‌ను కచ్చితంగా దూరం పెట్టాలి. అలాగే పోషక విలువలున్న ఆహారాన్ని డైట్‌లో తీసుకోవాలి. అయితే మధుమేహం ఉన్నవారు కొన్ని పండ్లను తినవద్దని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పుడు అవి ఏంటో తెలుసుకుందాం.

ఎండుద్రాక్ష : ఇందులో షుగర్? కంటెంట్? ఎక్కువగా ఉంటుంది. రక్తంలో త్వరగా కలిసిపోయి చక్కె స్థాయిని పెంచుతుంది. అందువల మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో ఎండుద్రాక్షను చాలా మితంగా తీసుకోవాలి. అన్ని పండ్ల మాదిరిగానే ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రోజుకు 10గ్రాముల కన్నా తక్కువ తీసుకోవాలి.

**ఎండిన ఆప్రికాట్లు** : ఇవి చాలా తియ్యగా ఉంటాయి. వీటిలో గ్లూకోజ్? కంటెంట్? అధికంగా ఉంటుంది. ఆప్రికాట్లు చూసేందుకు చిన్నవి, గుండ్రంగా, బంగారు రంగులో ఉంటాయి. ఇది ప్రూనస్ కుటుంబంలో భాగం. ఇది కమ్మని తీపి రుచిని కలిగి ఉంటుంది. మధ్యప్రాచ్యం, ఆసియా, ఐరోపాలోని కొన్ని ప్రాంతాలలో సర్వసాధారణంగా కనిపిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు ఆప్రికాట్లు తీసుకోవడం అంత మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. డయాబెటిస్ ఉన్నవారికి సాధారణంగా రక్తంలో చక్కెర ఎక్కువ ఉంటుంది. ఇటువంటి వారుఆప్రికాట్లు తింటే.. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని మరింత పెంచుతాయి. ఆప్రికాట్లు తినడానికి తియ్యగా ఉండడం వల్ల డయాబెటిస్ ఉన్నవాళ్లు ఖర్జూరం అస్సలు తీసుకోకూడదు అని చాలా మంది అనుకుంటారు. ఐతే తక్కువ మోతాదులో వీటిని తినడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. మోతాదుకు మించితిన్నారంటే మాత్రం తిప్పలు తప్పవు. వ్యాయామానికి ముందు, రాత్రి నిద్రపోయే ముందు, అలాగే బ్రేక్ ఫాస్ట్‌లో 1 లేదా 2 ఆప్రికాట్లును తీసుకోవచ్చు.

**ఖర్జూరం పండ్లు** : ఇవి సహజంగా తీపి స్వభావాన్ని కలిగి ఉంటాయి. రక్తంలో ..చక్కెర కలవడంతో దీని ప్రభావం మధుమేహం ఉన్నవారికి ఆందోళన కలిగిస్తుంది. ఫ్రక్టోజ్ అనే ఎంజైమ్? ఈ పండ్లలో కనిపించే చక్కెర రకం. ప్రతి ఖర్జూరం పండులో 67 కేలరీలు, దాదాపు 18 గ్రాముల పిండి పదార్థాలు ఉంటాయి. మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం సవాలుగా మారుతుంది. ఇలాంటి వారు ఖర్జూరం పండ్లను తినేటప్పుడు వైద్యుల సలహా తీసుకోవడం చాలా అవసరం.

ఎండిన అత్తి పండ్లు: దీనిని అంజీరా పండు అంటారు. ఎండిన అత్తి పండ్లలో చక్కెర అధికంగా ఉంటుంది, ఇది అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెరను పెంచుతుంది. మధుమేహంతో బాధపడేవారు ఎండిన అత్తి పండ్లను మితంగా తినాలి. ఈ రుచికరమైన పండు అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర పెరుగుతుంది. ఇందులో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇది రక్తంలో త్వరగా కరుగుతుంది. గ్లూకోజ్‌ని పెంచుతుంది

**ప్రూనే ప్రూనే:** వీటిలో కార్బోహైడ్రేట్లు, స్వీట్? కంటెంట్? అధికంగా ఉంటాయి. ఇది ఎండిన ప్లం ఫ్రూట్. ఇవి తింటే మనల్ని డీహైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. దాని జీఐ మారుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది చాలా ప్రమాదకరమని వైద్య నిపుణులు అంటున్నారు. మీరు ఈ పండ్లను తిన్న వెంటనే రక్తంలో చక్కెర 200 కంటే ఎక్కువగా ఉంటుంది.

**ఎండిన మామిడిపండ్లు:** మామిడిని పండ్లలో రారాజుగా పిలుస్తారు. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది మంచి పండు కాదు. ఇది అధిక మొత్తంలో సహజ చక్కెరను కలిగి ఉంటుంది. చాలా జాగ్రత్తగా ఉండాలి. అధిక %+×% విలువ ఉన్నందున దానిని తీసుకునే ముందు వైద్యుని సలహా తీసుకోండి.

**క్రాన్‌బెర్రీస్** : వీటిలో షుగర్? కంటెంట్?అధికంగా ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది చాలా ప్రమాదకరమని డాక్టర్లు అంటున్నారు రక్తంలో త్వరగా కలిసి... షుగర్? లెవల్స్? ను పెంచుతుంది, ఇది తిన్న వెంటనే జీఐ లెవల్స్ మారుతాయి. ఈ రుచికరమైన పండు అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర పెరుగుతుంది. ఇందులో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇది రక్తంలో త్వరగా కరుగుతుంది. గ్లూకోజ్‌ని పెంచుతుంది.

**ఎండిన పైనాపిల్స్:** ఇవి సాధారణంగా తియ్యగా ఉంటాయి. వీటిలో చక్కెర కంటెంట్? అధికంగా ఉంటుంది. ఇది మధుమేహంతో బాధపడువారు అసలు తినవద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఒక అధ్యయనం ప్రకారం, ఎండిన పైనాపిల్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర పెరుగుతుంది. ఎందుకంటే ఇందులో చాలా కార్బోహైడ్రేట్లు ఉంటాయి

# ఎంజాయ్ : నేడు రెండు పండగలు.. ఫుల్ హాలిడే




**హైదరాబాద్ పెన్ పవర్:** రెండు పండగలు ఒకేసారి వచ్చాయి.. 2024, జూలై 17వ తేదీ బుధవారం హిందూవుల తొలి ఏకాదశి.. అంతే కాదు ముస్లింల మొహర్రం.. ఈ రెండు పండుగల ఒకే రోజు రావటంతో.. హాలిడే ప్రకటించింది ప్రభుత్వం. 17వ తేదీ స్కూల్స్ అన్నింటికీ సెలవు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం, ఈ సంవత్సరం ముహర్రం జూలై 7, 2024 నుండి ప్రారంభమవుతుంది. అషురా జరుపుకునే తేదీ జూలై 17...జులై 6న నెలవంక కనిపించినట్లయితే, ముహర్రం 9వ తేదీ .... అషురా జులై 15... 16 తేదీలలో జరుపుకుంటారు. లేకుంటే జులై 16, 17 తేదీల్లో పాటిస్తారు.

ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల. ఈ మాసంలో షియా ముస్లింలు సంతాపం తెలుపుతారు.మొహర్రం... అంటే, అషురా, షియా ముస్లింలకు సంతాప దినం, ఎందుకంటే ముహమ్మద్ ప్రవక్త మనవడు హుసేన్ ఇబ్న్ అలీ అతని బంధువులతో కలిసి అమరుడయిన రోజని ముస్లిం మత పెద్దలు చెబుతుంటారు. ఈ రోజు ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

**తొలి ఏకాదశి**

రేపు బుధవారం(జులై 17).. తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఆషాఢమాసం శుక్లపక్షం ఏకాదశి.. తొలి ఏకాదశి పండుగ.. హిందువులకు ఎంతో పవిత్రమైన రోజు.. అంతేకాదు, హిందువులకు తొలి పండుగను ఈ రోజునే జరుపుకుంటారు. దీనినే దేవశయని ఏకాదశి అనికూడా అంటారు. ఆరోజు భక్తులు విష్ణుమూర్తిని పూజించి దేవాలయాలను సందర్శిస్తారు. ఉపవాస వ్రతం పాటించి ఎంతో భక్తి శ్రద్ధలతో భగవాన్నామస్మరణ చేస్తారు. పేలాల పిండిని తయారు చేసి స్వామికి నివేదన చేసి ప్రసాదంగా తీసుకుంటారు.

# గుజరాత్‌లో విజృంభిస్తున్న చండీపుర వైరస్.. ఐదు రోజుల్లో ఆరుగురు చిన్నారుల మృతి

## గుజరాత్‌లో ఇప్పటి వరకు 12 కేసుల నమోదు

## పూణే వైరాలజీ ఇనిస్టిట్యూట్‌కు శాంపిళ్లు

## చిన్నారులను కబళిస్తున్న వైరస్

## 1965లో తొలిసారి మహారాష్ట్రలోని చండీపురలో గుర్తింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**అనుమానిత చండీపుర వైరస్‌తో గుజరాత్‌లో గత ఐదు రోజుల్లో ఆరుగురు చిన్నారులు మృత్యువాత పడినట్టు ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ తెలిపారు. చండీపుర వైరస్ కేసులు ఇప్పటి వరకు 12 నమోదు కాగా, అందులో నలుగురు ఒక్క సబరకాంత జిల్లాకు చెందినవారేనని మంత్రి పేర్కొన్నారు. మూడు కేసులు అరవల్లిలో నమోదు కాగా, మహీసాగర్, ఖేడాల్లో ఒక్కో కేసు వెలుగు చూసింది. రోగుల్లో ఇద్దరు రాజస్థాన్, ఒకరు మధ్యప్రదేశ్‌కు చెందినవారని పేర్కొన్నారు.

**నిర్ధారణ కోసం పూణేకు శాంపిళ్లు**

చనిపోయిన ఆరుగురి చిన్నారుల్లో ఐదుగురు సబరకాంత జిల్లాలోని హిమంతనగర్ సివిల్ ఆసుపత్రిలో మృతి చెందారు. రోగ నిర్ధారణ కోసం 12 శాంపిళ్లను అధికారులు పూణేలోని జాతీయ వైరాలజీ సంస్థ (ఎన్ఐవీ)కి పంపారు. జులై 10న నలుగురు చిన్నారులు మరణించారని, అందుకు కారణం చండీపుర వైరస్ అయి ఉంటుందని హిమంతనగర్ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణులు



అనుమానిస్తున్నారు.

ఇది అంటువ్యాధి కాదని మంత్రి పటేల్ తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో నిఘా పెట్టినట్టు పేర్కొన్నారు. 4,487 ఇళ్లలో 18,646 మందిని గుర్తించినట్టు చెప్పారు. వైరస్ ప్రబలకుండా ఆరోగ్యశాఖ అధికారులు 24 గంటలూ పనిచేస్తున్నట్టు వివరించారు.

**అసలేంటీ చండీపుర వైరస్**

చండీపుర వెసిక్యులోవైరస్‌నే చండీపుర వైరస్ (సీహెచ్‌పీవీ)గా పిలుస్తారు. ఈ వైరస్ రాబ్డోవిరిడే కుటుంబానికి చెందినది. మహారాష్ట్రలోని చండీపురలో 1965లో దీనిని తొలిసారి గుర్తించారు. అందుకనే దీనికాపేరు వచ్చింది. దీనిబారిన పడిన చిన్నారుల్లో తీవ్రమైన మెదడువాపు (ఏన్సెఫలైటిస్) వస్తుంది. దోమలు, పేలు, ఇసుక ఈగల ద్వారా వ్యాపిస్తుంది.

**లక్షణాలు**

అకస్మాత్తుగా దీని లక్షణాలు కనిపించి త్వరగా పెరుగుతాయి. అధిక జ్వరం, తలనొప్పి, వాంతులు వంటివి కనిపిస్తాయి. ఈ వైరస్ సోకినవారు కొన్నిసార్లు కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంది. ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా దీనిబారిన పడే అవకాశం ఉంది. కాబట్టి లక్షణాలు కనిపించగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా బయటపడొచ్చు.

# రాజేంద్రనగర్‌లో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు.. మహిళ మెడలోంచి గోల్డ్ చైన్ స్నాచింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో చైన్ స్నాచర్లు మళ్లీ రెచ్చిపోతున్నారు. అదను చూసి ఒంటరి మహిళలే టార్గెట్ గా దొంగతనాలకు పాల్పడుతున్నారు. మంగళవారం (జూలై 16, 2024) రాజేంద్రనగర్ లో చైన్ స్నాచర్లు రెచ్చిపోయారు. బస్టాప్ నిల్చున్న ఓ మహిళ మెడలోంచి గోల్డ్ చైన్ లాక్కొని పారిపోయారు. మహిళను కిందపడేసి ఈడ్చుకుంటూ కొంత దూరం లాక్కెళ్లి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును దొంగించారు. మహిళ తేరుకొని కేకలు వేసినా ఫలితంగా లేకుండా పోయింది.. స్నాచర్పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లి మాయ మయ్యాడు. రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ ఫిల్డర్ బెడ్ వద్ద ఉన్న బస్ స్టాప్ లో ప్రభుత్వ ఆస్పత్రిల్లో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న మహిళ మెడలోంచి చైన్ లాక్కెళ్లారు స్నాచర్. మహిళను కిందపడేసి కొంత దూరం ఈడ్చుకెళ్లడంతో స్వల్పంగా గాయాలయ్యాయి.

బాధితురాలి ఫిర్యాదులో రాజేంద్ర నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో చైన్ స్నాచింగ్ శరా మామూలే.. గతంలో కూడా రెండు చైన్ స్నాచింగ్ లు ఈ ప్రాంతంలో జరిగాయి. మంగళవారం మూడో ఘటన జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

